కొత్తపేట ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

కొత్తపేట ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్, జూలై 15 : సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. కొత్తపేట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు వాసుతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ నూతన కార్యవర్గాన్ని అభినందించి మాట్లాడారు. ఆర్యవైశ్య ప్రతినిధులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వాసు, కార్యదర్శి శ్రీనివాస్, సత్తయ్య, అనంతరాములు, వీరలింగం, తదితరులు పాల్గొన్నారు.

సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకట్రామ్‌రెడ్డి

కందుకూరు, జులై 15 : రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డిని సోమవారం కందుకూరు పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్వేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. రైతులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా
- నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్‌తో కలిసి 70 దేవాలయాల నిర్వాహకులకు చెక్కులు పంపిణీ

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, పాల్గొన్న నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్, తదితరులు

ఎల్బీనగర్, జూలై 15 : బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. బోనాల పండుగ నిర్వహణకుగాను ప్రభుత్వం నుంచి పలు దేవాలయాలకు చెక్కుల మంజూరయ్యాయి. సోమవారం నాంపల్లి నియోజకవర్గంలోని విజయనగర్‌కాలనీ హనుమాన్ దేవాలయంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి ఎమ్మెల్సీ పాల్గొన్నారు. 70 దేవాలయాలకు మంజూరైన రూ. 40 లక్షల చెక్కులను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మాట్లాడుతూ జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ప్రతి ఆలయానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్నదని పేర్కొన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయం నుంచి జ్యోతి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, దేవాలయ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వరద ముంపు తలెత్తకుండా చర్యలు

- ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

చింతలకుంటలో సమస్యలను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

మన్సూరాబాద్, జూలై 15: వర్షాకాలంలో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని సితార గ్రాండ్ హోటల్, కేఎల్ఎం షాపింగ్ మాల్, చింతలకుంట, నాగోల్ డివిజన్ పరిధి అల్కాపురి చౌరస్తాల్లో సోమవారం జోనల్ కమిషనర్ పర్యటించారు. వాహనదారులు, పాదచారులకు ఇబ్బందుల కలుగకుండా ఆయా ప్రాంతాల్లో వరదనీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చింతలకుంట, అల్కాపురి చౌరస్తాల్లో వర్షపు నీరు ప్రవహించడానికి ఒక మీటరు డయా పైప్‌లైన్ ఉందని.. రెండు సెంటిమీటర్ల లోపు వర్షం కురిసినప్పటికీ వరదనీరు సాఫీగా వెళ్తుందన్నారు. ఎక్కువ వర్షం కురిసినప్పుడు నీటిని తొలగించడానికి పైపులైన్ కెపాసిటీని పెంచే అవకాశాలను పరిశీలించాలన్నారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు నుంచి వస్తున్న దుర్వాసనను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ అశోక్‌రెడ్డి, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజినీ,జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాద య్య, ఈఈలు రమేశ్‌కుమార్, నారాయణ, ఏఈ రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో ఘటం ఊరేగింపు ప్రారంభం

ఊరేగింపును ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూలై 15 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో అమ్మవారి ఘటానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కమిటి ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘటాన్ని ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, బ్యాండు మేళాలతో అమ్మవారి టెంపుల్ నుంచి ప్రధాన రహదారిలో ఉన్న బొడ్రాయి వరకు చేరుకొని అక్కడ పూజలు చేసిన అనంతరం తిరిగి మహంకాళి దేవాలయం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, దేవస్థాన సేవా సమితి అడ్వయిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లిఖార్జున్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బి.వెంకట్‌రెడ్డి, ఫైనాన్స్ కమిటి చైర్మన్ పి.గిరిధర్‌గౌడ్, కమిటి ప్రతినిధులు సి.శ్రీనివాస్‌ముదిరాజ్, మోర శ్రీరాములుముదిరాజ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ చంద్రమోహన్, గణేశ్,బీజేపీ నాయకులు అచ్చిని రమేశ్, డి.రమేశ్ పాల్గొన్నారు.

జిల్లెలగూడలో రోడ్డుపై కారు దగ్ధం

- ప్రాణాలతో బయటపడిన యజమాని

జిల్లెలగూడ ఎస్‌వైఆర్ గార్డెన్ సమీపంలో దగ్ధమవుతున్న కారు

బడంగ్‌పేట, జూలై 15 : నడిరోడ్డుపై కారులో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైన ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. మీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఆర్‌సీఐ రోడ్డు మీదుగా వెంకటేశ్ అనే వ్యక్తి మహేంద్ర కేయూవీ కారులో కడ్తాల్‌కు వెళ్తున్నారు. మందమల్లమ్మ చౌరస్తా నుంచి జిల్లెలగూడ ఎస్‌వైఆర్ గార్డెన్ సమీపంలోకి రాగానే కారు ఏసీలోంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన వెంకటేశ్ కారు దిగారు. ఈలోగా కారులో మంటలు పెద్దగా వ్యాపించాయి. అక్కడే విధులు నిర్వహిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు నర్సింగ్, కృష్ణసాయి వెంకటేశ్‌ను అప్రమత్తం చేసి వాహనాలు వెళ్లకుండా నిలిపివేశారు. అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించి, రోడ్డుపై వెళ్తున్న వాటర్ ట్యాంకర్‌ను ఆపి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మీర్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను పూర్తిగా అర్పివేశారు. కేసు నమోదు చేకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నాగరాజు పేర్కొన్నారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి

ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, జూలై 15 : మూసారాంబాగ్ డివిజన్‌లో బోనాల ఉత్సవాలకు రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. సోమవారం ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాలు ప్రారంభమయ్యే లోగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో సైట్ ఇంజినీర్ ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, కాలనీవాసులు సంతోష్, సాయియాదవ్, ఉమేశ్, దినేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీలో జాగ్రత్తలు తీసుకోవాలి

కాచిగూడ, జూలై 15: అంగన్‌వాడి కేంద్రంలో చదువుతున్న పిల్లల పౌష్టికాహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని మోతిలాల్ నెహ్రూనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ హాజరై మాట్లాడుతూ.. అంగన్‌వాడిలోని 3-5 ఏండ్ల పిల్లలకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఐసీడీఎస్ కె. బాల, ప్రథం, మహేశ్వరి, షర్మిల, శోభ, యశోద తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వారాహిదేవీ నవరాత్రులు

ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్‌కు అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న మునిపల్లె శ్రీనివాస్

ఆర్కేపురం, జూలై 15 : ఆర్కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో వారాహి దేవీ నవరాత్రులు సోమవారం వైభవంగా ముగిశాయి. పీఠాధిపతులు జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి ఆశీస్సులతో ప్రతిరోజూ అమ్మవారికి విశేష అభిషేకం, కంకుమార్చనలు, పారాయణం, అర్చనలు, మహా నక్షత్ర హారతులు నిర్వహించినట్లు ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు హర్కార వేణుగోపాల్, ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. వారికి ఆలయ సెక్రటరీ శ్రీనివాస్ అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో దేవభాస్కర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేశ్, మధుసూదన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా జగన్నాథ రథయాత్ర

జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, భక్తులు

మన్సూరాబాద్, జూలై 15: వనస్థలిపురం భక్తి కుటీర్ ఆధ్వర్యంలో సోమవారం జగన్నాథ రథయాత్ర కన్నులపండువగా జరిగింది. మన్సూరాబాద్ డివిజన్ శ్రీసాయినాథ్‌కాలనీ నుంచి ఎంఈరెడ్డి గార్డెన్, సహారా ఎస్టేట్స్ కాలనీ మీదుగా మల్లికార్జుననగర్ నార్త్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వరకు జగన్నాథ రథయాత్ర నిర్వహించారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో పాటు పరిసర కాలనీలకు చెందిన వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. భజన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి..

జలమండలి జీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీవాసులు

హయత్‌నగర్, జూలై 15 : డివిజన్‌లోని శ్రీనివాసకాలనీలో పూర్తిస్థాయిలో తాగునీటి పైపులైన్ వేయించి, భూగర్భ డ్రైనేజీ సదుపాయం కల్పించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కోరారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో తాగునీటి పైపులైన్, డ్రైనేజీ పైపులైన్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని జీఎంను కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సభ్యులు క్రిష్ణ, ధర్మారెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

దివంగత కార్పొరేటర్ రమేశ్‌గౌడ్‌కు నివాళి

రమేశ్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

చంపాపేట, జూలై 15 : లింగోజిగూడ డివిజన్ దివంగత కార్పొరేటర్ ఆకుల రమేశ్ గౌడ్ 65వ జయంతిని సోమవారం బ్యాంకుకాలనీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మనసున్న నాయకుడు రమేశ్‌గౌడ్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌గౌడ్, టింగ్‌లికర్ రాజేశ్, ప్రదీప్, రాములు గౌడ్, ఏ. శ్రీనివాస్, శేఖర్, విజయ్‌భాస్కర్, అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

అంబర్‌పేట, జూలై 15: దుర్గాబాయి దేశ్‌ముఖ్ 115వ జయంతిని సోమవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కొండ లక్ష్మికాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు, పి.గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ స్టేట్ సెక్రటరీ ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, జాయింట్‌సెక్రటరీలు డాక్టర్ పాండు రంగయ్య, డాక్టర్ హరిచరణ్, సభ్యులు కరణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రఘువీర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, దుర్గాబాయి లా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ముందస్తు అరెస్టు

వనస్థలిపురం, జూలై 15 : బీసీ సంక్షేమ సంఘం చలో సెక్రటేరియేట్ నేపథ్యంలో సోమవారం పలుచోట్ల ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సామనగర్‌లో నివాసముండే బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపెల్లి ఆంజనేయులును అరెస్టు చేశారు. సోమవారం ఉదయమే ఆయన్ను అదుపులోకి తీసుకున్న వనస్థలిపురం పోలీసులు, హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి సాయంత్రం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడికి పిలుపు మేరకు చలో సెక్రటేరియేట్‌కు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేసే కుట్రలు చేస్తున్నదన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

మల్లాపూర్, జూలై 15: ఈ నెల 19వ తేదీన భువనగిరి జిల్లా యాదాద్రి(యాదగిరిగుట్ట)లో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం జ్యోతి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, మాదిగల ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రధాని మోడీకి ఎస్సీ వర్గీకరణపై లేదని అందుకోసం మాదిగల చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి

కందుకూరులో రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న బుట్టి బాల్‌రాజ్

కందుకూరు, జులై 15 : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బిల్లులను చెల్లించే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ మెండి వైఖరిని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన అనంతరం బాల్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు నెలల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను చెల్లించడం లేదన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, రూ. 10 వేలను కార్మికులకు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు జీవోను కూడా విడుదల చేయలేదన్నారు. పెరిగిన కూరగాయాల ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి. గుర్తింపు కార్డులు ఈఎస్ఐ, పీఎస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్‌చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు కళ్యాణ్‌కార్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతి, లలిత, మంగ, భాగ్యలక్ష్మి, అలివేలు, శారద, శంకరమ్మ, అశ్విని, ప్రమీల పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్‌లో ఉచిత వైద్యశిబిరం

కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రైడ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ నగర్ కాలనీవాసులు యాదగిరి, జోగు రాములు, దీప్‌లాల్‌నాయక్, కిషన్, భిక్షపతి,చాంద్‌పాషా,యాసిన్, ఉమర్, అంజమ్మ, సుగుణమ్మ, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు. – ఎల్బీనగర్

భవన నిర్మాణ కార్మిక చట్టాలను అమలు చేయాలి

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ప్రతినిధులతో ఆ సంఘం జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, తదితరులు

ఎల్బీనగర్, జూలై 15 : భవన నిర్మాణ కార్మికుల సమగ్ర చట్టాలను రక్షించి, పకడ్బందీగా అమలు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్ర మోహన్ అన్నారు. సీఐటీయూ అనుబంధ వనస్థలిపురం భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య ఆధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రమోహన్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాన్ని రూ. 26వేలుగా, పింఛను రూ. 10 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం వనస్థలిపురం భవన నిర్మాణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఆలేటి ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా కాశయ్య, వీరయ్య, వెంకటయ్య, కార్యదర్శిగా రామస్వామి, కోశాధికారిగా సంసాన్, సహాయ కార్యదర్శులుగా రాములు, అంజయ్య, నాగరాజు, ఆర్గనైజర్లుగా అంజి గౌడ్, వెంకటేశ్, అంజయ్య, రాధమ్మ, అంజమ్మ, వెంకటమ్మ తదితరులు ఎన్నికయ్యారు.

చెత్త తొలగింపులో జాప్యం లేదు

ముషీరాబాద్, జూలై 15: ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రతి ఉదయం చెత్త తొలగింపు పనులు చేపడుతున్నట్లు జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముషీరాబాద్ ప్రధాన మార్గంలో చెత్త పేరుకుపోయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, రోజు ఉదయం చెత్త తొలగించిన తరువాత సున్నం చల్లడం జరుగుతుందన్నారు. ఎక్కడా పారిశుధ్య పనులు నిర్లక్ష్యం చేయడం లేదన్నారు.

డాక్టర్ ఆలూరి విల్సన్‌కు గోల్డెన్ నంది అవార్డు

తెలుగు యూనివర్సిటీ, జూలై 15 : ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిస్తున్న ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్‌కు గోల్డెన్ నంది అవార్డు ప్రదానం చేశారు. నటులు డాక్టర్ సీహెచ్ మాణిక్‌రావు, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెడెంట్ డాక్టర్ అంజనీకుమారి, నటులు కె.అర్జునరాజు, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో అభ్యర్థులకు దిక్సూచి.. ఐఏసీఈ

విజయోత్సవ సభలో కేక్ కట్ చేస్తున్న ఐఏసీఈ సంస్థ చైర్మన్ వినయ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రావు

ఆర్కేపురం, జూలై 15 : పోటీ ప్రపంచంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఐఏసీఈ సంస్థ దిక్సూచిగా నిలుస్తున్నదని ఆ సంస్థ చైర్మన్ వినయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఐఏసీఈ సంస్థల విజయోత్సవ సభ సోమవారం వేలాది మంది విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ వినయ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా ఫలితం ఐఏసీఈతోనే సాధ్యమన్నారు. ఉద్యోగ సాధనలో విద్యార్థులు వేసే ప్రతి అడుగులో చివరి వరకు సంస్థ తోడుగా ఉండి ప్రోత్సహిస్తున్నదన్నారు. ఎస్ఎస్సీ, బ్యాంకింగ్, రైల్వే ఉద్యోగాల్లో అమీర్‌పేట్, కేపీహెచ్‌బీ కేంద్రాల విద్యార్థులు సాధించిన పలు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతో సంతోషాన్నిచ్చాయని తెలిపారు. అనంతరం ఉన్నత ఉద్యోగాలు సాధించిన పలువురు అభ్యర్థులను శాలువాతో సత్కరించి అభినందించారు.

బోడుప్పల్ మేయర్‌గా అజయ్ యాదవ్ నియామకం

బోడుప్పల్, జూలై15: బోడుప్పల్ బల్దియాకు తోటకూర అజయ్‌యాదవ్ నూతన మేయర్‌గా ఎన్నికయ్యారు. గతనెల29న మేయర్ సామల బుచ్చిరెడ్డిపై స్థానిక కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సోమవారం మున్సిపల్ కార్యాలయంల